www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 24 అక్టోబర్ 2024

5

తూర్పుగోదావరి

గణితంలో పట్టుతో అన్ని రంగాల్లో రాణింపు

ప్రజాశక్తి- కడియం

గణితంలో పట్టు సాధిస్తే ఏ రంగంలోనైనా విజయం సొంతం అవుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, గణిత ఉపాధ్యాయుడు చోడే కృష్ణమూర్తి అన్నారు. మండపేట మండలం వెలగతోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం రూపొందించిన గణిత దీప్తి పుస్తకాలను, పాఠశాల గణిత ఉపాధ్యాయుడు చోడే కృష్ణమూర్తి స్వీయ నిధులతో సమకూర్చారు. పదవ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు వీటిని ఉపాధ్యాయులు చేతుల మీదుగా బుధవారం అందించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉంగరాల వీరభద్రరావు, సొంటేని శ్రీనివాసరావు, అలీ, శ్రీనివాసు, సహదేవుడు, షఫీరు, సాయిబాబు, జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలపై ఆర్థిక భారం

- విడుదల కాని పాఠశాల నిర్వహణ గ్రాంట్లు
- చిన్నపాటి పనులకూ హెచ్‌ఎంలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో ప్రధానోపాధ్యాయులపై ఆర్థిక భారం పడుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలలో గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో విద్యా వ్యవస్థలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. మరోవైపు విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయించాల్సిన నిర్వహణా నిధులపైనా స్పష్టత లేకపోవటంతో ప్రధానోపాధ్యాయుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచినా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ఏ మాత్రం దష్టి సారించలేదు. స్కూళ్లకు ఏటా నిర్వహణ నిధులను మంజూరు చేయాలి. పాఠశాలల నిర్వహణకు ఈ నిధులు కీలకం. లేని పక్షంలో ప్రతి అవసరానికి ప్రధానోపాధ్యాయులపై భారం పడుతోంది.

జిల్లా వ్యాప్తంగా 19 మండలాలల్లో 986 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో ప్రాథమిక పాఠశాలలు 711, ప్రాథమికోన్నత పాఠశాలలు72 కాగా హైస్కూల్స్ 203 ఉన్నాయి. ఈ స్కూల్స్‌లో సుమారు 40వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. తరగతి గదుల్లో వినియోగించే చాక్‌పీస్‌లు, బ్లాక్‌బోర్డుల నిర్వహణ. రిజిస్టర్లతో పాటు ఫ్యాన్లు, లైట్లు తదితరాలకు కొంత మొత్తాన్ని వెచ్చించాల్సి ఉంది. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో సకాలంలో ప్రభుత్వం ఈ నిధులు అందజేయాల్సి ఉంది. అయితే పాఠశాలలు ప్రారంభమై 3 నెలలు గడిచినా పాఠశాల నిర్వహణ నిధులపై స్పష్టత కొరవడింది. అసలు ఈ ఏడాది విడుదల చేస్తారా? లేదా..? అనే సందేహం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ గ్రాంటు మంజూరు చేయకపోతే రానున్న రోజుల్లో పాఠశాల నిర్వహణ కష్టమనే భావన వారి నుంచి వ్యక్తమవు తోంది. మరోవైపు అమ్మఒడికి ప్రత్యామ్నాయంగా నూతన ప్రభుత్వం తల్లికి వందనం పథకం ప్రకటించిన విషయం విధితమే. ఈ పథక ఈ ఏడాది ఇచ్చేది లేదని శాసనసభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఇటీవల ప్రకటించారు. తల్లికి వందనమే ఇవ్వకపోతే ఒక పాఠశాల నిర్వహణ నిధులు సంగతేమిటని పలువురు ప్రధానోపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పాఠశాలల నిర్వహణ నిధులు త్వరగా విడుదల చేసేలాచూపాలని కోరుతున్నారు.

నిధులు మంజూరు వివరాలు

విద్యార్థుల సంఖ్య	ఇవ్వాల్సిన నిధులు
20 వరకూ	రూ.10,000
21-49 వరకూ	రూ.15,000
50-100 వరకూ	రూ.20,000
100-250 వరకూ	రూ.50,000
251-1000 వరకూ	రూ.75,000
1000 దాటితే	రూ. లక్ష

నిధులు విడుదలవ్వగానే జమ చేస్తాం...

పాఠశాల నిర్వహణ నిధులు ఈ ఏడాది ఇంకా మంజూరు కాలేదు. గతంలో అమ్మఒడి నుంచి కొంత మొత్తాన్ని మినహాయించి వాటిని అందజేసేవారు. ఈ ఏడాదికి సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే ప్రధానోపాధ్యాయుల ఖాతాల్లో జమ చేస్తాం.

- కె.వాసుదేవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి

వెంకటరావు సంతాప సభలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి వెంకటరావు

ప్రజాశక్తి - అనపర్తి

ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన వాసంశెట్టి వెంకట్రావు చివరి వరకూ సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి అని ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎవి.నాగేశ్వరరావు అన్నారు. బుధవారం వాసంశెట్టి వెంకట్రావు సంతాప సభను అనపర్తిలో నిర్వహించారు. ఈ సభకు నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. వెంకట్రావు ఎప్పుడూ సిఐటియు సిద్ధాంతాలను నెరవేర్చుతూ జాతీయ కార్యక్రమాలకు ఐఎల్‌టిడితో పాటు ఆశ వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లు, పంచాయతీ వర్కర్లు పాల్గొనే అందరికీ దిశా నిర్దేశం చేసేవారన్నారు. ఆయన 2008, 2012 ఐఎల్‌టిడి వర్కర్స్ వేతనం ఒప్పందాలు చేయడంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఈ సభలో ఐటిసి మేనేజ్‌మెంట్ వీరాస్వామి (వైస్ ప్రెసిడెంట్), పవన్ కుమార్ (ఇఆర్‌ఎం), అనపర్తి ఎఫ్‌ఎం సుధీర్, పర్సనల్ మేనేజర్ అబ్దుల్ వహీద్, చీరాల ఎఫ్‌ఎం శ్యామ్, అనపర్తి ఫెడరేషన్ బ్రాంచ్ అధ్యక్షులు కొట్టు సూర్యనారాయణ, కార్యదర్శి శామ్యూల్ రాజు, చీరాల బ్రాంచ్ అధ్యక్షులు పోతురాజు, కార్యదర్శి సుధీర్, సిఐటియు నాయకులు వసంతరావు, కాలిషా పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నింటా రాణించాలి

ప్రజాశక్తి - కడియం

విద్యార్థులు చదువుతో పాటూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబర్చాలని హెచ్‌ఎం టి.సత్యనారాయణ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి ఇల్ల నవీన్‌కుమార్ ఇటీవల చెన్నయ్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలు అండర్ -15 విభాగంలో పాల్గొని తృతీయ స్థానం సాధించాడు. అంకం శ్రావణి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరుపున అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. పి.ఎం.శ్రీ స్కూల్స్‌కు నిర్వహించిన జిల్లా స్థాయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వంగ హారిక రాజరాజేశ్వరి ద్వితీయ స్థానం సాధించింది. వీరికి హెచ్‌ఎం బహుమతులు అందించారు.

వారికి శిక్షణ ఇచ్చిన పీడీలు ఎం.డేవిడ్, వీరబాబులను, గొల్లపల్లి సత్యనారాయణ, జానికిరామ్‌లను హెచ్‌ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సువర్ణవేణి, రఫీయుద్దీన్, సతీష్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రోజుకు 3వేల మందికి పని కల్పించాలి

ప్రజాశక్తి - సీతానగరం

రోజకు మూడు వేల మందికి పని కల్పించాలని ఎంపిడిఒ భారతి ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎపిఒ నాగశేషవేణి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ భారతి హాజరై మాట్లాడారు. మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ప్రతి ఉపాధి కూలీకి వంద రోజులు పనులు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. మండల వ్యాప్తంగా మూడు వేల మంది ఉపాధి కూలీలకు ప్రతిరోజు పని కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ఇంకుడు గుంతలు, ప్లాంటేషన్ పనులు, పల్లె వనం వంటి పనులను సక్రమంగా నిర్వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

48 గంటల్లో ధాన్యం సొమ్ము చెల్లింపు

జెసి చిన్న రాముడు వెల్లడి

ప్రజాశక్తి - నల్లజర్ల

రాష్ట్ర ప్రభుత్వం. ఇచ్చిన హామీకి కట్టుబడి 2024-25 ఖరీఫ్ సీజన్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం సొమ్మును 48 గంటల్లోగా రైతు బ్యాంకు ఖాతాలో జమ చేసిందని జెసి ఎస్.చిన్నరాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు అప్పసాని నాగమణి నుంచి 16.40 మెట్రిక్ టన్నుల కామన్ వెరైటీ రకం ఖరీఫ్ ధాన్యం అక్టోబరు 21న సేకరించామన్నారు. చెల్లింపులు చేయాల్సిన రు.37,720 బుధవారం రైతు బ్యాంకు ఖాతాలో జమ చేశారని జెసి తెలిపారు. రైతులు రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని జెసి సూచించారు. దళారుల బారిన పడి మోసపోవొద్దని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి నివృత్తి చేసుకోవచ్చన్నారు. 48 గంటల్లో నగదు చెల్లింపు జరపడం పట్ల రైతు నాగమణి హర్షం వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ప్రకాశరావు పాలెం రైతూ సేవా కేంద్రాన్ని జిల్లా పౌర సరఫరాల అధికారి జెవిఎస్ ప్రసాద్ సందర్శించి రికార్డులను పరిశీలించారు.

గ్రామసభలో 85 ఫిర్యాదులు

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని గౌరీపట్నంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో 85 ఫిర్యాదులు అందాయని తహశీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు. 80రీ సర్వేకు సంబంధించి, 5 రెవెన్యూకు సంబంధించినవి ఇందులో ఉన్నాయన్నారు. ఫిర్యాదులను పరిశీలించి త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకటేశ్వరరావు, సర్వే యర్ పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, విఆర్‌ఒ, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి జనసేన పార్టీ తరపున బ్రెయిన్ ఆపరేషన్ చేయించిన గజాన అంకితకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.17,500 జనసేన పార్టీ తరుపున అలాగే దేవరపల్లి ప్రభాస్ అభిమానులు ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రూ.5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, మండల ఉపాధ్యక్షులు శివనాగప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, డి.శేషు, జి.సురేష్, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాడపల్లి శివరాజు, వైస్ ప్రెసిడెంట్ కూనపురాజు సీతారామరాజు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న సువర్ణరాజుతదితరులు

కొనసాగుతున్న నిరవధిక దీక్ష

ప్రధాన రహదారిపై బైటాయించిన బాధితులు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో కాలుష్యకారక ఇథనాల్ ఫ్యాక్టరీని మూసేయాలంటూ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్, ఉద్యమకారుడు పాఠంశెట్టి సూర్యచంద్రలతో కొనసాగుతున్న నివరధిక దీక్ష కొనసాగుతుంది. ఈ దీక్ష బుధవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ దీక్షకు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలుపుతున్నారు. రాజమహేంద్రవరం నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై బైటాయించి వారు నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. కంపెనీని ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార మార్గాన్ని చూపాలని కోరారు. పారిశ్రామిక వాడల్లో ఉండాల్సిన కంపెనీలను జనావాసాల మధ్య ఎలా నిర్మిస్తారాంటూ ఆయా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు నిరవధిక దీక్షకు మద్దతు తెలుపుతున్నారు.

రోడ్డుపై బైటాయించిన బాధిత గ్రామాల ప్రజలు

కాలుష్య నివారణ బోర్డ్ అధికారుల సందర్శన

గుమ్మళ్ళదొడ్డిలో నిర్వహిస్తున్న నివరధిక దీక్షా శిబిరాన్ని బుధవారం కాలుష్య నివారణ బోర్డు అధికారులు సందర్శించారు. కంపెనీ వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు తాము వచ్చామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఫ్యాక్టరీ వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పలుమార్లు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరినప్పటికీ ఎందుకు ఇవ్వట్లేదని అధికారులను ప్రశ్నించారు. జిల్లా కాలుష్య నివారణ బోర్డు ఇంజినీర్ రామచంద్ర రావు, ఇన్‌ఛారఇజ జిల్లా పరిశ్రమల అధికారి పి.ప్రదీప్‌కుమార్ ఈ బృందంలో ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థులు

లాలాచెరువు పాఠశాలలో మాక్ ఎలక్షన్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

స్థానిక లాలాచెరువు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో యాక్టిజన్ క్లబ్ ఆధ్వర్యంలో మాక్ ఎలక్షన్‌ను బుధవారం నిర్వహించారు. ఎన్నికలలో విద్యార్థులే ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ఎన్నికలు నిర్వహించి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకున్నారు. మొదటగా ఈ కార్యక్రమాన్ని విద్యా కమిటీ చైర్మన్ కలిదిండి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థి దశలోనే వారికి ఎన్నికలపై చక్కని అవగాహన కలుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకాని మల్లేశ్వరరావు మాట్లాడుతూ "దేశ్ అపనా యే" అనే సంస్థతో సమగ్ర శిక్ష ఒప్పందం చేసుకొని ఆక్టిజన్ క్లబ్ ద్వారా ప్రతినెలా ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యాక్టిజన్ కమిటీకి మార్గ నిర్దేశం చేసినటువంటి ఉపాధ్యాయులు లోవబాబు, దుర్గాభవాని, రాజేంద్రమ్, సూర్య నారాయణ రాజు, హనుమ పద్మలను ఆయన అభినందించారు.

విదేశీ విద్యావకాశాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్థానిక దివాన్ చెరువు విజేస్ ఫార్మసీ కళాశాలలో బుధవారం విదేశీ విద్యా అవకాశాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ డిగ్రీ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థ సీనియర్ కౌన్సిలర్ ఇ.రామారావు విదేశీ విద్యా అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధించాలనే పట్టుదల ఉంటే దేన్ని అయినా సాధించగలుగుతామన్నారు. మైండ్ పవర్‌ని సరైన క్రమంలో వినియోగించుకుంటే ప్రతి పనిలో విజయం సాధించగలుగుతామన్నారు. ఉన్నతమైన ఉపాధి అవకాశాల కోసం విద్యార్థి దశ నుంచే లక్ష్యం పెట్టుకోవాలన్నారు. ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకుంటూనే ఉండాలన్నారు. ప్రతి ఒక్కరిలోనూ ఏదొక టాలెంట్ ఉంటుందని, దాన్ని బయటికి తీసి సరైన విధానంలో వినియోగించగలిగితే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఫార్మసీకి సంబంధించిన విద్యార్థులకు బయో టెక్నాలజీ, బయో ఇంజినీరింగ్ తదితర ఫార్మసీ రంగ సంస్థల్లోఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. గ్లోబల్ డిగ్రీ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా తాము విదేశీ విద్యావకాశాలను కల్పిస్తున్నామనానరు. యుఎస్ఎ, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యూరప్ దేశాల్లో విద్యావకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర, కళాశాల చైర్ పర్సన్ ఎన్.శకుంతల, డీన్ డాక్టర్ కె.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేస్ యాజమాన్యంతో సీనియర్ కౌన్సిలర్ రామారావు

రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు చాగల్లు విద్యార్థులు

ప్రజాశక్తి - చాగల్లు

రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జె.విజయలక్ష్మి తెలిపారు. గత నెలలో దేవరపల్లి మండలం పల్లంట్లో జరిగిన అండర్-14 జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొన కె.పావని, ఎం.మోహిని, ఆర్.ప్రవల్లిక, జె.జోష్నవి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 25 నుండి 27 తేదీ వరకు అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పీడీ జె.విజయలక్ష్మి, పిఇటి చంద్రప్రేమ్‌లను హెచ్‌ఎం పి.వీర్రాజు, ఎస్‌ఎంసి చైర్మన్ కె.గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు ముద్రగడ భగవాన్, ఎస్‌ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్టూ'నిజం'



పిడిఎస్‌యు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పిడిఎస్‌యు 50 వసంతాల(గోల్డెన్ జూబ్లీ) ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు పి.టాన్య, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.భాను అధ్యక్షత వహించారు. పిడిఎస్‌యు 50 వసంతాల వేడుకలో భాగంగా ఈ నెల 28న రాజమహేంద్రవరంలోని ఆనం రోటరీ హాల్లో జాతీయ సభ జరుగుతుందని తెలిపారు. ఎస్.కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగే ఈ సభలో పలువురు వక్తలు పాల్గొని తమ సందేశాలను ఇస్తారన్నారు. దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా, అందరికీ అందుబాటులో ఉండే విద్య కోసం పిడిఎస్‌యు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.భాను ప్రసాద్ రాజమండ్రి నగర నాయకులు రోహిత్, నగర కార్యదర్శి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కెఆర్ బిర్యానీ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కెఆర్ ఫ్రూట్ జ్యూస్ పేరుతో కోటిపల్లి బస్టాండ్‌లో ఫ్రూట్ జ్యూస్ వ్యాపారంలో ఆరితేరిన ఛాంబర్ బిల్డింగ్ ట్రస్ట్ మాజీ కార్యదర్శి కనకాల రాజా తాజాగా 'కెఆర్ బిర్యానీ' పేరుతో కొత్త వ్యాపారానికి శ్రీకారం చుట్టారు. పాత మేడూరి హోటల్(ప్రస్తుతం హోటల్ జగదీశ్వరి) ఆవరణలో 'కెఆర్ బిర్యానీ' సెంటర్‌ని ప్రారంభించారు. బుధవారం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా దీన్ని ప్రారంభించారు. కిచెన్ విభాగాన్ని పంతం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంతం కొండలరావు, క్యాష్ కౌంటర్‌ను మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు ప్రారంభించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, ఛాంబర్ అధ్యక్షులు తవ్వా రాజా, గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఆకుల వీర్రాజు, లక్ష్మీనారాయణ జవ్వార్,కొల్లేపల్లి శేషయ్య,బుర్లగడ్డ వెంకట సుబ్బ రాయడు, నందెపు శ్రీనివాస్, దొండపాటి సత్యంబాబు, మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్, మాజీ ఫ్లోర్ లీడరు వర్రే శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. అతిథులకు 'కె ఆర్ బిర్యానీ' అధినేత కనకాల రాజా, కనకాల అజయ్ స్వాగతం పలికారు. తమ వద్ద చికెన్ ఫ్రై పీస్ బిర్యానీ, ధమ్ బిర్యానీ, మటన్ బిర్యానీ, ఫ్రాన్స్ ఫ్రై బిర్యానీ, స్పెషల్ మటన్ బిర్యానీ(బోన్ లెస్), స్పెషల్ ఐటెంగా కొబ్బరి అన్నం కోడికూర, నాన్ వెజ్ మీల్స్, నాన్ వెజ్ కర్రీస్ లభిస్తాయని, పార్శిల్స్ సదుపాయం కూడా ఉందని నిర్వాహకులు తెలిపారు.

డ్రైవర్లకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలోని ఎపిఎస్‌ఆర్‌టిసి ట్రైనింగ్ స్కూల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లకు డిపిటిఒ జిల్లా కె.షర్మిలఅశోక, డిపో మేనేజర్ షేక్ షబ్నం సర్టిఫికెట్లను బుధవారం అందించారు. 12వ బ్యాచ్ 32 రోజుల పాటు 20 మందికి ఇక్కడ శిక్షణ ఇచ్చారు. ఇప్పటివరకు 208 మంది డ్రైవర్లు శిక్షణ పొంది ఆర్‌టిసిలో ఆన్ కాల్ డ్రైవర్లుగా, పార్కింగ్ డ్రైవర్లుగా, ఇతర సంస్థలలో డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్నారు. గురువారం నుంచి 13వ బ్యాచ్‌కు అడ్మిషన్లు ప్రారంభం అవుతాయిన ఆసక్తి కలిగిన వారు రాజమహేంద్రవరం డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని వారు తెలిపారు. లేదా డిఎం 9959225535, డిఐ 7382112678 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్,ఎఎంఎఫ్,ఎస్‌ఎం, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ పొందిన డ్రైవర్లతో డిపిటిఒ షర్మిల, డిపో మేనేజర్ షబ్నం

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

ఆర్‌డిఒ కె.మాధవి ఆదేశం

ప్రజాశక్తి - అమలాపురం

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు పాటించాలని, లేకపోతే చర్యలు తప్పవని స్థానిక రెవిన్యూ డివిజ నల్ అధికారిని కె.మా ధవి సంబంధిత అధికా రులకు విక్రయదారులకు స్పష్టం చేశారు. దీపావళి పండుగ నేపథ్యంలో భద్రత అంశంపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కార్మిక శాఖల అధికారు లతో మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కె.మాధవి తమ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపావళి బాణసంచా తయారీ దారులు, విక్రయదారులు సురక్షితమైన వాతావర ణంలో పండుగ జరుపుకు నేందుకు అన్ని ప్రామాణిక భద్రతా చర్యలను పటి ష్టంగా పాటించాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ కె.మాధవి

ముఖ్యం గా దీపావళి బాణసంచా తయారీ కేంద్రాల్లో వద్దులు, మహిళలు, బాలల తో పనిచేయించకూడదని శిక్షణ పొందిన కార్మికుల ను మాత్రమే నియమిం చుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదా లు జరుగకుండా అన్ని జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశిస్తూ, ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు విధిగా అందు బాటులో ఉంచాలని ఆమె సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టం గావిం చాలని అధికారులను ఆదేశించారు. బాణసం చా విక్రయాలను అనుమ తించిన ప్రదేశాల్లో, నిర్దేశించిన సమయంలో మాత్రమే విక్రయాలు పూర్తి లైసెన్సులు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పొదాల్సిన ఉంటుందన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, పోలీస్ అధికారులు తనిఖీలు చేప ట్టాలని, నిబంధనలను అతిక్రమించి బాణసంచా తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒ ఆదేశించారు. తయారీ, విక్రయ కేంద్రాలలో నిర్దేశించిన పరిమాణంలో మాత్రమే బాణసంచా నిల్వ లు ఉండాలని, అక్రమ తయారీకి, నిల్వలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారి సమాచ రం ఉంటే వెంటనే పోలీస్ రెవెన్యూ సిబ్బందికి తెలి య పరచాలని ఆమె ప్రజ లను కోరారు. ఈ సమావేశం లో జిల్లా అగ్నిమాపక అధికారి ప్రసాద్, అమలాపురం డివిజన్ తహ శీ ల్దారులు, సిఐలు, ఎస్ఐలు, బాణసంచా తయారీ దారులు, విక్రయ దారులు తది త రులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SAYYED MOHAMMAD RASULILLA (New Name), S/o MEER, Passport No: M1687734, R/o D.No.7-45, Masque Street, Ambedkar Bomma, Samisragudem, Nidadavole Mandal, East Godavari District. Changing my Name from SYED MOHAMAD RASULILLA(Old Name) to SAYYED MOHAMMAD RASULILLA (New Name). Hence forth Iam being called as SAYYED MOHAMMAD RASULILLA (New Name). For All Purposes.

నేరాలు ఘోరాలు

200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలిలో పోలీసులు దాడి చేసి 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నాటు సారా కాస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. బెల్లపు ఊటను ధ్వంసం చేసి గ్యాస్ సిలిండర్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పిల్ల అంబేద్కర్‌ను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చోరీ కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మోటార్ సైకిల్ చోరీకేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. కె.గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన గుత్తుల వెంకట్ పవన్‌కు చెందిన మోటార్ సైకిల్ ఆగస్టు నెలలో చోరీ గురైంది. దీనిపై కె.గంగవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు అయినా ఇంటి సురేంద్ర ను కాకినాడలో అరెస్టు చేసినట్లు ఎస్ఐ జానీ బాషా తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి మోటార్ సైకిల్ తిరిగి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడినిరామచంద్రాపురం జుడిసియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో హాజరు పరచగా రిమాండ్ విధించారని ఎస్ఐ వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట మండలం గొంచాల బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద బుధవారం కారు ఢీకొట్టిన ప్రమాధంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగా నిర్మించిన బైపాస్ రోడ్డుమీదుగా వెళుతున్న కారు మోటారు సైకిల్‌ను ఢీ కొట్టడంతో మోటారు సైకిల్‌పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు సామర్లకోట మండలం పి. వేమవరం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. గాయపడ్డ వ్యక్తులను ఆటోలో ఆసుపత్రికి తరలించారు.

15 లీటర్ల సారా స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామ శివారున నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శివనాగు సిబ్బందితో దాడి చేశారు. అదే గ్రామానికి చెందిన ముత్యాలును అరెస్టు చేసి అతని వద్ద 15 లీటర్ల నాటు సారాయి మరియు అతని ఆధీనంలో ఉన్న 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసిన గండేపల్లి ఎస్సై యు వి శివ నాగబాబు మరియు ఆయన సిబ్బంది. కేసు నమోదు పెద్దాపురం కోర్టులో హాజరు పెట్టగా రిమాండ్ విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షునిగా భీమరాజు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులుగా ఎస్.యానాంకు చెందిన మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకుడు లంకే భీమరాజు నియమితులయ్యారు. నియమితులైన భీమరాజును బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భీమరాజు మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

కడియపులంక పిహెచ్‌సి సందర్శన

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంకలో ఇటీవల ప్రారంభించిన తాత్కాలిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచింరాఉ. అవసరమైన సిబ్బందిని నియమించి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఎన్.రాజకుమారి, డిప్యూటీ డెమో సత్య కుమార్, ఎంపిహెచ్ఇఒ బి.రాజు, స్థానిక వైద్యాధికారి ఎన్.జెస్సీ సుప్రియ, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాడకం నీటిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - కడియం

గ్రామంలోని గహాల ద్వారా వచ్చే వాడకం నీరు డ్రెయినేజీ ద్వారా నర్సరీలను ముంచెత్తుతుందని, ఈ కారణంగా మొక్కలకు నష్టం వాటిల్లుతుందని వీరవరం గ్రామానికి చెందిన నర్సరీ రైతు, జనసేన నాయకుడు ఆదిమూలం సాయిబాబా రెవెన్యూ సభలో ఫిర్యాదు చేశారు. వీరవరంలో బుధవారం జరిగిన రెవెన్యూ గ్రామసభలో డిప్యూటీ తహశీల్దార్ మహాలక్ష్మికి ఫిర్యాదును అందించారు. స్పందించి డిటి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

చిన్నారి ఆరోగ్యానికి ఎంఎల్ఎ భరోసా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అనారోగ్యంతో బాధపడుతున్న రెండున్న రేళ్ల చిన్నారి ఆరోగ్యానికి రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ భరోసా కల్పించారు. స్థానిక 46వ డివిజన్‌కు చెందిన దాసింపల్లి శ్రీను, రమ్య దంపతులకు కుషల్ అనే రెండున్నరేళ్ల బాబు ఉన్నాడు. ఆరు నెలల వయస్సు వచ్చే సరికి (హైడ్రో సెపాలసిస్ వ్యాధి) మెదడు నుంచి నరాలకు సంబంధం లేక పోవడం వల్ల నరాలు బిగిసిపోతున్నాయి. ఈ వ్యాధి నివారణ కోసం చిన్నారికి మూడు నెలలకు ఒకసారి రూ.18వేల విలువైన (బొటెక్స్) ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంది. ఇలా 10 ఇంజక్షన్లు ఇవ్వాల్సి ఉంది. సిటిఆర్ఐకు చెందిన పి.రవితేజ ముందుకు వచ్చి రెండవ డోసు నిమిత్తం రూ.18వేలను ఎంఎల్ఎ చేతుల మీదుగా కుషల్ తల్లిదండ్రులకు ఇప్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బాబు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. బాబు ఆరోగ్యం కోసం దాతల సహకారం కూడా కోరతామన్నారు. అవసరమైనతే ముఖ్యమంత్రి సహాయ నిధి వచ్చేందుకు కూడా కిషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రవితేజను ఎంఎల్ఎ వాసు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొకమాటి సత్యనారాయణ, కందికొండ అనంత్ పాల్గొన్నారు.

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - అమలాపురం

ఎపి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం ఈ ఏడాది డిసెంబర్ 14న మండల న్యాయ సేవాధి కార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాల త్ నిర్వహిస్తారని రెండో అదనపు జిల్లా జడ్జి వి.నరేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు స్థానిక కోర్టు ప్రాంగణంలోని మండల లీగల్ సర్వీస్ కార్యాలయం నందు డిసెంబర్ 14న నిర్వ హించు జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ కోర్టుల్లో పెండింగ్లో ఉన్న సివిల్ కేసులు బ్యాంక్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మరియు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను పరిష్కరిస్తారన్నారు. కక్షి దారులు పాల్గొని నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియో గపరుచుకుని ఆయా కేసు లను పరిష్కరించుకోవల సిందిగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, మరియు 2వ అదనపు జిల్లా జడ్జి వి నరేష్ కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు న్యాయవాదులు, పోలీసులు అధికారులు, బ్యాంక్ అధికారులు, రెవెన్యు అధికారులు. అందరు పాల్గొని ఎక్కువ కేసులు పరిష్కరిం చవలసిందిగా కోరారు.

మంత్రి సుభాష్‌పై ఆరోపణలు తగవు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై వైసిపి నాయకులు పిల్లి సూర్యప్రకాష్ చేసిన ఆరోపణలు తగవు అని కూటమి నాయకులు అన్నారు. ఈ మేరకు టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసింది విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఒక దళిత యువకుడిని హత్య చేసి రెండు రోజులుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబానికి కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని దళితులంతా ఎదురు చూస్తున్నారని రాజకీయాలలో ఓనమాలను నేర్చుకొని సూర్యప్రకాష్ ఇస్తాను సారంగా మాట్లాడటం తగదని బీసీ సంఘం నాయకులు దొంగల శ్రీధర్ అన్నారు. తోట త్రిమూర్తులతో పార్టీ కోసం పదవుల కోసం అంట కాగిన మీరు దళితుల ఆత్మగౌరవాన్ని బిసిల ఆత్మగౌరవం ఎప్పుడో తాకట్టు పెట్టారని వారికోసం మాట్లాడే హక్కు మీకు లేదని ఈ సందర్భంగా శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్ మాట్లాడుతూ మంత్రి సుభాష్ పై కేసులు ఉన్నాయని గుర్తు చేస్తున్న పిల్లి సూర్య ప్రకాష్ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, బిసి సంఘం నాయకులు టేకుమూడు సత్యనారాయణ, తదితరులు ఈ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



సమనసలో ఆధార్ క్యాంప్ ను ప్రారంభించిన సర్పంచ్ తదితరులు

ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ఆధార్ క్యాంప్ లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ అన్నారు. సమనస గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంప్‌ను సర్పంచ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిళ్ళపల్లి దొరబాబు, కార్యదర్శి శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

43వ రోజుకు అధ్యాపకుల దీక్షలు

ప్రజాశక్తి - రాజోలు

తమకు బకాయి జీతాలను అందజేసి.. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మలికిపురం ఎమ్‌విఎన్, జెఎస్, ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు చేస్తున్న దీక్షలు బుధవారం 43వ రోజుకి చేరుకుంది. మొదటి రోజు నుంచి వాళ్ళ దీక్షలకు ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ అధికారులు, ప్రజా సంఘాలు మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. అయితే తమకు తరగతులు జరగడం లేదని.. ఈ సమయంలో పరీక్షలు కొన్ని రోజులు వాయిదా వేయాలని కొందరు విద్యార్థులు పలువురు యూనివర్సిటీ, రాష్ట్ర ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. దీంతో విచారణ కు వస్తున్న ప్రతీ ఒక్కరూ లోపల ఉన్న కళాశాల యాజమాన్యంతో మాట్లాడి మాత్రం వెళ్లిపోతున్నారు. అసలు దీనికి కారణం అయిన బయట దీక్షలు చేస్తున్న అధ్యాపకులు దగ్గర కి వెళ్లి వాళ్ళ సమస్యలను అడిగి తీసుకునే ప్రయత్నం ఎవరు చేయకపోవడం పై విమర్శలు తలెత్తుతున్నాయి. రాజమహేంద్రవరం నుంచి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ జి.సుధాకర్ బుధవారం మలికిపురం కళాశాల కు వచ్చారు. యాజమాన్యం, ప్రిన్సిపల్ సమక్షంలో విద్యార్థులతో మాట్లాడారు. తరగతులు భేష్‌గా జరుగుతున్నాయని యాజమాన్య పక్షపాతం గా వ్యవహరించిన సంగతి పలు అనుమానాలకు దారి తీస్తుంది. పైగా విద్యార్థులను ప్రిన్సిపాల్ నువ్వు చెప్పు నువ్వు చెప్పు అని ముందు గా ఫీడింగ్ ఇచ్చిన వాళ్ళ తో రిజిస్ట్రార్ వద్ద ఎలాంటి సమస్య లేదని చెప్పించిన విషయం నిరంకుశ వైఖరిని తెలియజేస్తుంది. రిజిస్ట్రార్ తమ వద్ద కు రాకుండా యాజమాన్యంమే వచ్చి కార్ ఎక్కించి పంపించేసిందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.

జాబ్ కార్డ్ ఉన్నవారికి పని కల్పించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని గ్రామ సర్పంచులు నాగమణి, కె.ఉదయశ్రీ అన్నారు. బుధవారం కపిలేశ్వరపురం మండలంలోని టేకి, నల్లూరు, గ్రామపంచాయతీల కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభలో వారు మాట్లాడారు .ఈ సందర్భంగా ఎన్ఆర్ఇజిఎస్ టిఏ లావరాజు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనుల ప్రణాళికను గ్రామ సభల్లో చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, కూటమి నాయకుల టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్ శ్రీనివాస్ , కార్యదర్శి కె రామకష్ణ, ఉపాధి మెట్లు కూలీలు, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

అంగరలో గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ నూతన భవనములో బుధవారం గర్భిణు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు . ఈ శిబిరంలో మండపేటకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కె.కన్యా కుమారి 32 మందికి గర్భిణు లకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కన్యాకుమారి మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం, ఆసుపత్రి ప్రసవాలు ప్రాముఖ్యత తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.పి.ఎస్. ఎస్.డి. రత్నకుమారి, ఎమ్‌పిహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఎఎన్ఎమ్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ కన్యాకుమారి

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎంఎల్ఎ వేగుళ్ల

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం కపిలేశ్వరపురం మండలం లోని వెదురుమూడి, అంగర, గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు తో కలిసి సిసి రహదారులు, డ్రైనేజీలు, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. .కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నకుమారి, తహశీల్దార్ పి.చిన్నారావు, మండల జెఇ డివి.రాఘవులు, కార్యదర్శి వై శారద, మాజీ సర్పంచ్ ఇళ్ళ నాగమణి రాంబాబు, తదితరులు, పాల్గొన్నారు.

వెదురుమూడిలో సిసి రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

రెవెన్యూ గ్రామసభ

మండలంలోని బుధవారం పడమర ఖండ్రిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారుర. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. రీ సర్వేలో జరిగిన పొరపాటులను సరిదిద్దేందుకు గ్రామ సభలు ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కోరుమిల్లి గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.లక్ష 28 వేలు, రూ.లక్ష 23వేలు చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ళ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి పుచ్చల శ్రీనివాస్, తహశీల్దార్ పి.చిన్నారావు, కార్యదర్శి సత్తిబాబు, విఆర్ఒ సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

'వెన్నెల' మృతిపై కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడలంకలో శ్రీ షిరిడి సాయి విద్య నికేతన్ యాజమాన్యం వేధింపుల కారణంగా మృతి చెందిన విద్యార్థిని వెన్నెల కుటుంబానికి న్యాయం చేయాలని వివిధ సంఘాలు రాజకీయ పార్టీల నేతలతో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మడికి శివారు చిలకలపాడుకు చెందిన చెక్కపల్లి బాబి ద్వితీయ కుమార్తె వెన్నెల చెముడులంక శ్రీ షిరిడి సాయి విద్య నికేతన్ స్కూల్లో పదవ తరగతి చదువుతోంది. స్కూల్ యాజమాన్యం దసరా సెలవులు ఇవ్వటం లేదని జిల్లా కలెక్టర్‌కు తండ్రి సెల్ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా దీనిపై ఆగ్రహించిన స్కూల్ యాజమాన్యం విద్యార్థి వెన్నెలను వేధింపులకు గురి చేసింది. దీంతో వెన్నెల మనస్థాపానికి లోనై ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. దీనిపై తండ్రి ఆవేదన మేరకు స్పందిం చిన వివిధ సంఘాలు రాజకీయ పార్టీల నేతలతో బుధవారం రాత్రి వెన్నెలకు న్యాయం జరగాలని కొవ్వొత్తులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇది మడికి శివారు చిలకలపాడు బాధితరాలు ఇంటి దగ్గర నుంచి మొదలుకొని సుమారు మూడు కిలోమీటర్ల మేర చెముడులంక రామాలయం వరకు ర్యాలీ జరిగింది. చెముడు లంక రామాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో మహిళలు, వివిధ సంఘాలు భారీ ఎత్తున నిరసన తెలుపుతూ జోహార్లు అర్పించారు. ముందుగా వారంతా వెన్నెల మృతికి సంతాపం తెలుపుతూ, ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ర్యాలీకి ఎస్ఐ ఎం.అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కొవ్వొత్తులతో ర్యాలీలో పాల్గొన్న ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతలు

స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

పదవ తరగతి విద్యార్థిని వెన్నెల మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఎస్‌పి కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య స్థానిక మండల ఉన్నతాధికారులకు బుధవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్ద రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా వైసిపి: జెడ్‌పి చైర్మన్ విప్పర్తి

ప్రజాశక్తి -మామిడికుదురు

ఆపదలో ఉన్న బాధితకుటుంబానికి వైసిపి అండగా ఉంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ అన్నారు. అచ్చుతపురం పార్మా కంపెనీ పేలుడు ఘటన లో మతి చెందిన పాశర్లపూడి లంకకు చెందిన మారిశెట్టి సతీష్ కుటుంబానికి వైసిపి అధినేత వైఎస్.జగన్ పంపించిన రూ.ఐదు లక్షల చెక్కును మతుని భార్య నాగమణికి బుధవారం జెడ్‌పి చైర్మన్ వేణుగోపాల్ మరియు మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి అందజేశారు మతుని కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నీతిపూడి గణేష్ బాబు, కొమ్ముల రాము, తుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నార.ు



మారిశెట్టి కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేస్తున్న జెడ్‌పి చైర్మన్ విప్పర్తి

వివిధ రకాల ఉత్పత్తులతో మెప్మా బజార్ ఏర్పాటు

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం స్థానిక గడియారం సెంటర్లో ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ఆర్.రాజు ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా సిటీ మిషన్ మేనేజర్ హుస్సేన్ అధ్యక్షతన స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఉపాధి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వారు స్వయంగా తయారు చేసినా వివిధ రకాల ఉత్పత్తులతో అమలాపురం స్థానిక గడియారం సెంటర్లో ఏర్పాటు చేసిన మెప్మా బజార్ ను ఏర్పాటుచేశారు. ఈ ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరలకే విక్రయిస్తూ కొద్దిపాటి లాభాలతో ఏర్పాటు చేసిన మెప్మా మార్కెట్ కు స్పందన లభించింది సుమారుగా 2రోజులకు రూ.2లక్షల టర్నోవర్ జరుగుతుంది అని అంచనా వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ఆర్.రాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, సిటీ మిషన్ మేనేజర్ హుస్సేన్, మెప్మా జిల్లా ఆఫీస్ స్టాఫ్ శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, 30 వార్డుల ఆర్‌పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మెప్మా బజార్ లో ఉత్పత్తులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

పోలీస్‌స్టేషన్ విధులపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నగరం ఎస్ఐ చైతన్య కుమార్ బుధవారం పోలీస్‌స్టేషన్ గురించి అవగాహన కల్పించారు పోలీస్ విధులు పలు అంశాలపై అవగాహన కల్పించారు విద్యార్థినులు ముఖ్యంగా తల్లిదండ్రులకు చెప్పకుండా ఎక్కడికి వెళ్ల వద్దని ఎవరిని నమ్మవద్దని అన్నారు. విద్యార్థినులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ చైతన్య కుమార్

MUNICIPAL CORPORATION
RAJAMAHENDRAVARAM

e-Procurement Tender Notice dt. 21-10-2024

Tender Notice No. 55, 128, 130, 131, 132, 135 & 136 / MCR / General/2024-25 with total EC Value of **Rs. 1,16,97,684/-**

Name of the Scheme	General Funds
No. of Works	07 Works
Bid Document download starting date	21-10-2024 at 09.00 P.M
Bid Document download end date	05-11-2024 at 2.00 P.M
Last date and time for receipt of Bids	05-11-2024 at 2.30 P.M
Commercial Bid Opening Date	05-11-2024 at 3.00 P.M

Name & Address of the Concerned Officer Commissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at WWW.tender.apeprocurement.gov.in

Sd/- **KETAN GARG**, IAS,
Commissioner
Municipal Corporation, Rajamahendravaram

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, రాజమహేంద్రవరం

I.P.No.22 / 2024

Between:-
1. కుమ్మరి పురుగు వెంకట తిరుమలరావు S/o.చిన తిరుపతిరావు, హిందు,వయస్సు 65 సం॥లు,డోరు.నెం.32-1-32, కె.వి.ఆర్.స్వామి రోడ్డు, రాజమండ్రి
...పిటీషనర్
మరియు
1. అద్దంకి రమణ మరియు వగైరాలు
...రెస్పాండెంట్స్

To.
5వ, రెస్పాండెంట్
అద్దంకి అప్పన్న S/o.రాము, హిందు, వయస్సు 54 సం॥లు, డోర్.నెం.30-9-88, బెస్తావీధి, రాజమండ్రి

పై నెంబరు పిటీషన్‌లో 5వ రెస్పాండంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారానూ,పోస్టల్ ద్వారాను సమన్లు పంపినప్పటికి మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **04-11-2024** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని వకీలు గారి ద్వారా గాని హజరయి, మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.వి.రాఘవరెడ్డి
రాజమండ్రి అడ్వకేట్ ఫర్ పిటీషనర్
23-10-2024 9949130789

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 8/2024

Between:
Sri Akula Srinivasa Rao, S/o. Satyanarayana, resident of D.No. 102-5-437, Block No.5, S.T.B.L.Gated Community, Venkatadri Gardens, Bommuru, Rajamahendravaram Rural, East Godavari District and R.J.C.J.C.
...Petitinoer
AND
Vanemreddi Shyam Phani & Others
...Respondents

R-11: Gavva Venkata Ganga Naga Raghavendra @ Nagu, S/o. Sivarjunarao, male, Hindu, aged 35 years, Business, resident of D.No. 1-18, Mangala Colony, Srungavruksham (V), Thondangi (M) and Kakinada District (Erstwhile East Godavari District) and Tuni J.C.J.C.

R-12: Gavva Sivarjunarao, S/o. Guruvulu, male Hindu, aged 50 years, Business, resident of D.No. 1-18, Mangala Colony, Srungavruksham (V), Thondangi (M) and Kakinada District (Erstwhile East Godavari District) and Tuni J.C.J.C.

R-15: Vanadi Arun Kumar, S/o. Not known, male, Hindu, aged 40 years, Business, resident of D.No. 13-6-2/1, Kotilingalapeta, Aryapuram, Rajamahendravaram Urban, East Godavari District and R.J.C.J.C.

11,12,15,...Respondents

పై నెంబరు పిటిషన్‌లో 11,12,15 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 05-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి ఎ.సునీల్
23-10-2024 అడ్వకేట్, రాజమండ్రి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ బీర రమేష్, తండ్రి: వీరన్న గారికి కొత్తపేట గ్రామంలో డాక్యుమెంట్ నంబరు 5433/2024 సెటిల్‌మెంటు దస్తావేజు పొందియున్నారు. సదరు ఆస్తిని వెరిటస్ ఫైనాన్స్ ప్రయివేటు లిమిటెడ్, రావులపాలెం బ్రాంచి నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్ ఒరిజినల్ దస్తావేజు నంబరు 1610/1980 ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం కొత్తపేట నా ఇంటి వద్ద నుండి కొత్తపేట మెయిన్‌రోడ్డులో ఉన్న జిరాక్స్ షాపునకు వెళ్ళి చూడగా నా వద్ద ఉన్న కవరులో దస్తావేజు లేదు. వెరిటస్ ఫైనాన్స్ ప్రయివేటు లిమిటెడ్, రావులపాలెం బ్రాంచి నుండి నా క్లయింటు ఋణాన్ని వినియోగించుకొంటున్నారు.

కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సదరు ఒరిజినల్ దస్తావేజు కనుగొన్న లేదా పైన తెలిపిన నా క్లయింటు చిరునామాకు వాపసు చేయగలరు. ఇంకను తెలియజేయునది ఏమనగా, ఈ డాక్యుమెంటు దొరికినవారు ఎవరైనా దానిని వినియోగించిన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడం అయినది.

ఎ.పరమేశ్వరరావు
కొత్తపేట అడ్వకేట్ & నోటరీ, కొత్తపేట
ది.21-10-2024 సెల్: 98495 64307

మహా రాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కొత్తపేట

I.A.6/2024,O.S.10/2019

Between
కొవ్వూరి ఈశ్వర రెడ్డి ... వాది
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి వగైరా ... ప్రతివాదులు
To
(R7) కొవ్వూరి శ్రీనివాస రెడ్డి S/o వెంకటరెడ్డి, వయస్సు 44, హిందూ, వ్యాపారం,D.No.1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
(R9) కొవ్వూరి వీర్రెడ్డి S/o సుబ్బిరెడ్డి, వయస్సు 57, హిందూ, వ్యాపారం, D.No.1-74/6 తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
(R10) మల్లిడి మంగాలక్ష్మిS/o వీర రాఘవరెడ్డి వయస్సు 50, హిందూ, గృహిణి, D.No.4-81, రాయవరం గ్రామం,రాయవరం మండలం.

నోటీసు

మీకు పై గ్రంధములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.**19-11-2024** తారీఖున ఉదయం గం.**10.30** నిమషములకు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీయొక్క వాదనను తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.Sarma,
Advocate,
Kothapeta-9849564708